# భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
## రాజధాని ప్రాంత సమన్వయ కమిటీ

తేది : 27.06.2016

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

**'రాజధాని నిర్మాణం - విదేశీ కంపెనీల పెత్తనం' అంశంపై**

**జూన్ 29న సదస్సు - శ్రీ బి.వి.రాఘవులు ప్రసంగం**

రాజధాని నిర్మాణ బాధ్యతలను సింగపూర్ కంపెనీల కన్సార్టియంకు అప్పగిస్తూ రాష్ట్ర మంత్రివర్గం తాజాగా నిర్ణయాలు గైకొంది. సీడ్ క్యాపిటల్‌లోని మొత్తం 1690 ఎకరాల స్థలాన్ని అభివృద్ధి పేరుతో విదేశీ కంపెనీలకు కట్టబెడుతున్నారు. 58శాతం విదేశీ కంపెనీల వాటాతో రాజధాని నిర్మాణానికి ఒక కంపెనీని ఏర్పరుస్తున్నారు. స్విస్ ఛాలెంజ్ పద్ధతిలో ఈ తంతు నడపాలని నిర్దేశించారు. మరోవైపున కార్పొరేట్ విద్య, వైద్య సంస్థలకు రాజధాని భూములను కారు చౌకగా కేటాయించేందుకు పూనుకుంటున్నారు. పూలింగ్‌లో భూమి వచ్చిన రైతులకు మాత్రం ఇప్పటికీ ప్లాట్లు అందలేదు. ప్రభుత్వం గైకొన్న ఈ నిర్ణయాలు అనేక ప్రమాదకర పరిణామాలకు దారితీస్తాయి.

ఈ నేపథ్యంలో రాజధాని అంశంపై ప్రభుత్వ నిర్ణయాల పర్యవసానాలను వివరించేందుకు **"రాజధాని నిర్మాణం విదేశీ కంపెనీల పెత్తనం"** అనే అంశంపై **జూన్ 29వ తేదీ బుధవారం ఉదయం 10గం॥లకు విజయవాడలోని రాఘవయ్య పార్కు వద్దనున్న యం.బి.విజ్ఞానకేంద్రంలో సదస్సు జరుగుతుంది.** ప్రధాన వక్తగా సిపిఐ(యం) పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీ బి.వి.రాఘవులు పాల్గొంటారు. ఇతర నేతలు ప్రసంగిస్తారు. సిపిఐ(యం) రాజధాని ప్రాంత సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సును జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము.

**(సిహెచ్. బాబూరావు)**
కన్వీనర్
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
రాజధాని ప్రాంత సమన్వయ కమిటీ
ఫోన్ : 9490098400